విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:101 | volume: 1, Issue:101 | ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షల వరద



**–రాష్ట్ర నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పలుకరింపు...**

**హైదరాబాద్,** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన నివాసం, కార్యాలయం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. ఉదయం నుంచే రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఇతర ప్రముఖులు వరుసగా కలుసుకుని ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు వ్యక్తిగతంగా సీఎం రేవంత్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు రేవంత్ రెడ్డి తీసుకుంటున్న పరిపాలనా నిర్ణయాలు, ప్రజాకర్షక విధానాలు, సంక్షేమ అభివృద్ధి చర్యలను ప్రశంసిస్తూ, తెలంగాణను దేశంలో స్ఫూర్తిదాయక రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ఆయన విజన్ కీలకమని పేర్కొన్నారు. సీఎం పుట్టినరోజును పురస్కరించుకుని కొంతమంది నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ప్రేమ, నాయకుల ఆశీర్వాదం తనకు మరింత శక్తినిస్తుందనీ, తెలంగాణను సమగ్ర ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

# రామ్‌కో సిమెంట్ కంటే
# కిషన్ రేవంత్ బంధం దృఢం

**–జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యంగ్యం...**

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ రాజకీయ వ్యాఖ్యలు మరింత కఠినంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య ఉన్న సంబంధాలను ఎద్దేవా చేస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగ్రహ వ్యాఖ్యలు చేశారు. రామ్‌కో సిమెంట్ కంటే బలమైన బంధం వీరిద్దరిది అని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్, "కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పెద్దమ్మ చిన్నమ్మల కొడుకుల్లా ఉంటారు. బీజేపీ సీఎంకు దొరకని అపాయింట్‌మెంట్ రేవంత్‌కు దొరుకుతుంది. బీజేపీ ఎంపీలతో రేవంత్‌కు ఉన్న సన్నిహిత్యం అందరికీ తెలును'' అని



వ్యాఖ్యానించారు. టీడీపీ కాలంలోనే రేవంత్ కిషన్‌ల మధ్య సంబంధాలు గాఢమైయ్యాయని అన్నారు. బీజేపీ ఎంపీలు రేవంత్ కోసం పనిచేస్తున్నారని ఆరోపించిన సుమన్, "బండి సంజయ్ తెలంగాణలో రేవంత్‌కు సహాయ మంత్రి వంటివారు. బీజేపీ ఎంపీలు మెంబర్ ఆఫ్ రేవంత్ రెడ్డిలా మారిపోయారు" అని వ్యంగ్యాస్త్రాలు వేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంపై కూడా సుమన్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ తొమ్మిది రోజులు గల్లీగల్లీ తిరుగుతున్నారంటే ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భాష, ప్రవర్తన చూస్తుంటే ఓటమి అవశ్యమని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించిన బాల్క సుమన్, "ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ ఇళ్లపై పోలీసులు రైడ్లు చేశారు. జూబ్లీహిల్స్ పరిధిలో వారి ఇళ్లు లేకపోయినా టార్గెట్ చేశారు. ఎలాంటి సాక్ష్యం లభించలేదని పోలీసులు చెప్పినా, డ్రామా కొనసాగిస్తున్నారు" అని మండిపడ్డారు. కాంగ్రెస్ బీజేపీ కలిసిపోయి పోటీ చేస్తున్న ఉపఎన్నిక ఇదేనని సుమన్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్‌లో కుక్కర్లు పంచుతూ, గూగుల్ పేఫోన్ పే చేస్తామని ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు అధికార పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారు. బైండోవర్ చేసిన 140 మందిని ఎన్నికల రోజు బయటకు రానివ్వద్దని కోరుతున్నా" అని అన్నారు.పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ శైలిని గుర్తుకు తెస్తోందని వ్యాఖ్యానించిన బాల్క సుమన్, చట్టపరమైన నైతికతకు విరుద్ధంగా పని చేయవద్దని అధికారులకు సూచించారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఈ ఉపఎన్నిక కీలకం



**– ఓటు హక్కు వినియోగించాలని పిలుపునిచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్...**

**హైదరాబాద్,** జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాంత అభివృద్ధికి అవకాశంగా వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ సమయంలో, జూబ్లీహిల్స్ ప్రాంతానికి మరింత అభివృద్ధి సాధించడానికి ఇదే సరైన సమయం అని ఆయన వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం. గతంలో కంటోన్‌మెంట్ ఉపఎన్నికల్లో అభివృద్ధి ఆశయంతో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారు. అలాగే ఈసారి కూడా జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, యువకుడు, విద్యావంతుడు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ, ఆయనకు తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రభాకర్ కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపగల యువ నాయకత్వం అవసరమని గుర్తు చేశారు. నవంబర్ 11న జరగనున్న ఉపఎన్నికలో పోలింగ్ పట్ల ప్రజల్లో మరింత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించి ప్రజాస్వామ్య బలపరచాలని పిలుపునిచ్చారు.

# ఎవడెవడు ఎగిరి పడుతున్నాడో వాడి
# తోక కట్ చేస్తా



**–జూబ్లీహిల్స్ రోడ్‌షోలో కేటీఆర్ వినాలి హెచ్చరిక...**
**–కేదార్ శబ్దాలు, 14వ తారీఖు తర్వాత కొత్త 'తుపాను' వస్తుందని బలమైన సంకేతం...**
**–బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...**

**హైదరాబాద్,** జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్‌షోలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ధోరణితో ప్రసంగించారు. కొంతమంది "ఆకురౌడీలు, గుండాలు" అలాగే కొన్ని పోలీసులు నామావళిలో నకరాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, వీరిలో ఎవడెవడు ఎగిరిపడ్డాడో వాడి తోక కట్ చేస్తా అని బహిరంగంగా హెచ్చరించారు. ఆయన బృందం అధికారంలోకి తిరిగి వచ్చేవరకు 500 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, 14వ తారీఖు తర్వాత తెలంగాణలో కొత్త తుపాను ఊరికే ఉండబోదని ఉద్ఘాటించారు. కేటీఆర్ తన ప్రసంగంలో ఎక్కువగా కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "కుకున్న హామీలను పాటించని, మోసపూరితమైన షక్తులపై ప్రజలు 14న తీర్మానాన్ని తీసుకొస్తారు" అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల ఓటు "కారు గుర్తుకు" ఇవ్వాలని, మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చి, ఉప ఎన్నికను రాష్ట్ర రాజకీయ మేరకు కీలకంగా మలచే అవకాశంగా పేర్కొన్నారు. ప్రదేశంలో ఉన్న ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ మరింత కఠిన వ్యక్తపరిచారు. అధికారిక స్థాయిలో ఉన్నవారినే ఆయా కుట్రలలో భాగంగా పేరు పెట్టుకుంటామన్న హెచ్చరికలు కూడా ఆయన పొందుపరిచారు. అభియోగాలపై భావోద్వేగాన్ని తగ్గించకుండా, తన పార్టీ కోసం ఓటు వేయాలని సీఎం కేసీఆర్ తరహా నాయకత్వం ఉండే సమగ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్రజలను ఉదేశించారు. ఆలోచింపజేసే అంశం: అభివాదశీల రాజకీయ బాషని దాటేలా ఉండకూడదని, పక్షపాత విమర్శలు అందరి సమస్యలను మరింత ఎగసిపోతాయని విశ్లేషకులు సూచిస్తున్నారు. స్థానిక రాజకీయ వాతావరణంలోఈ వ్యాఖ్యలు చర్చకు దారితీస్తున్నాయి. వచ్చే రోజుల్లో వెరిపై చేయబడ్డ కేసులు, ప్రతిపక్ష ప్రతిస్పందనలు ఈ ఉపఎన్నికకు మరింత ఉత్తేవృత్తిగా మారే అవకాశముంది.

## వరద బాధితులకు సహాయం ఎక్కడ?



**హన్మకొండ** వరదలతో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని తెలుసుకునేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శనివారం హన్మకొండలోని సమ్మయ్య నగర్‌ను సందర్శించారు. "జాగృతి జనంబాట" కార్యక్రమం భాగంగా బాధితులను కలుసుకుని వారి ఆవేదనను ఆత్మీయంగా విన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హన్మకొండ వచ్చి హామీలు ఇచ్చి 15 రోజులు గడిచినా, ఒక్క కుటుంబానికీ సహాయం అందలేదని విమర్శించారు. "ముఖ్యమంత్రి మాట గవర్నమెంట్ ఆర్డర్‌లా ఉంటుందని గతంలో ఆయనే అన్నారు. అయితే ఇక్కడ ఇచ్చిన మాటలు అమలులో కనిపించడం లేదు" అని కవిత వ్యాఖ్యానించారు. వరదల వల్ల ఇళ్లలో సామాను నష్టం, జీవనోపాధి దెబ్బతినడం, పిల్లల చదువుపై ప్రభావం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం, పునర్వాస చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మాటలు కాదు, మంచినీళ్లు, ఆహారం, పరిహారం, పునరావాసం వంటి చర్యలు కావాలి. తెలంగాణ జాగృతి ఎప్పటికీ ప్రజల పక్షానే నిలుస్తుంది. బాధిత కుటుంబాల కోసం మా మద్దతు కొనసాగుతుంది అని కవిత హామీ ఇచ్చారు.

## సోషల్ మీడియా వేధింపులపై మౌనం వీడండి




**–తెలంగాణ పోలీసుల హెచ్చరిక...**

**హైదరాబాద్,** సోషల్ మీడియా వేదికల్లో జరుగుతున్న వేధింపులు, బెదిరింపులపై ఎవరూ మౌనం పాటించకూడదని తెలంగాణ పోలీసు శాఖ వినతి చేసింది. బాధితులు భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ఎవరైనా అవమానకర వ్యాఖ్యలు, అసభ్య సందేశాలు, బెదిరింపులు లేదా వ్యక్తిగత సమాచారం పంచుకుంటూ వేధిస్తే వేగంగా స్పందించాలని తెలిపారు. ముఖ్యంగా తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన మెసేజ్‌లు, ఫ్రెండ్ రిక్వెస్టులు, లింకులు, వీడియో కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు సూచించారు.అపరిచితులతో చాట్ చేయడం, వ్యక్తిగత ఫోటోలు వీడియోలు షేర్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అనుమానాస్పదమైన ఆన్‌లైన్ సంభాషణలను వెంటనే స్క్రీన్‌షాట్ తీసి ఆధారాలతో పాటు సమీప సైబర్ క్రైమ్ పోలీసులకు దాఖలు చేయాలని సూచించారు.పోలీసుల సమాచారం మేరకు, చాలా మంది వేధింపులకు గురైనా సిగ్గు, భయం, కుటుంబం సమాజం అన్న భావనతో మౌనం పాటిస్తున్నారని, అదే నేరస్థులకు మరింత ధైర్యం ఇస్తోందని పేర్కొన్నారు. "మౌనం కాదు, ఫిర్యాదు మీ రక్షణ ఆయుధం" అన్న నినాదంతో అవగాహన ప్రచారాన్ని ప్రారంభించారు.పిల్లలు, యువత, మహిళలు ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలో అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా 1930 నెంబరు లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చెయ్యాల్సిందిగా కోరారు. సైబర్ వేధింపులపై తెలంగాణ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని, బాధితుల గోప్యతను పూర్తిగా కాపాడతామని హామీ ఇచ్చారు.

# అల్వాల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల పెరుగుదలపై తీవ్ర ఆందోళన

**–సెలవులను ఆసరాగా తీసుకొని షెడ్ నిర్మాణాలు వేగవంతం అధికారులు నోటీసులు జారీ చేసినా పనులు ఆగని పరిస్థితి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 8 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానికుల ఆందోళన ఉధృతమవుతోంది. జిహెచ్ఎంసి అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్టు ప్రకటించినప్పటికీ, కొందరు నిర్మాణదారులు చట్టాలపై ధిక్కార ధోరణి ప్రదర్శిస్తూ అనుమతి లేని షెడ్ నిర్మాణాలను వేగంగా ముగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా వారాంతపు సెలవులను అవకాశంగా తీసుకొని అధికారులు అందుబాటులో లేకపోయే దినాల్లో పనులు శరవేగంగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. జిహెచ్ఎంసి షోకాజ్ నోటీసులు కూడా లెక్కచేయని నిర్మాణదారులు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఇప్పటికే అనుమతి లేని నిర్మాణాలపై పలు షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, సంబంధిత వ్యక్తులు అధికారిక హెచ్చరికలను సీరియస్‌గా తీసుకోవడం లేదు. "మమ్మల్ని ఎవరు ఆపగలరు?" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను బేఖాతరు చేస్తూ నిబంధనలను ఉల్లంఘించడం మాత్రమే కాకుండా, అధికారులకే ధిక్కార ధోరణి చూపడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందని వారు పేర్కొన్నారు. మచ్చ బొల్లారం సెవెన్ టెంపుల్స్ ప్రాంతంలో ఐదు అక్రమ షెడ్లు మచ్చ బొల్లారం సెవెన్ టెంపుల్స్ ప్రాంతంలో ఎలాంటి పర్మిషన్ లేకుండానే ఐదు షెడ్ నిర్మాణాలు చేపట్టినట్టు జిహెచ్ఎంసి గుర్తించి నోటీసులు జారీ చేసింది. అయితే, నిర్మాణ పనులు మాత్రం ఆగలేదు. రాత్రివేళల్లో, సెలవు రోజులలో పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని ప్రాంత వాసులు తెలిపారు. అధికారులు లేని సమయాన్ని వినియోగించుకునే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్య నగర్ కాలనీలో రెసిడెన్షియల్ పర్మిషన్‌తో భారీ అక్రమ షెడ్ నిర్మాణం సూర్య నగర్ కాలనీలో పరిస్థితి మరింత ఆందోళనకరం. అక్కడ ఒక రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని, భారీ వాణిజ్య ప్రయోజనాల కోసం షెడ్ నిర్మాణం కొనసాగుతున్నట్టు తెలిసింది. దీనిపై టౌన్ ప్లానింగ్ శాఖ ఇప్పటికే అనేక నోటీసులు జారీ చేసింది. కానీ నిర్మాణదారులు నోటీసులను పట్టించుకోకుండా బెదిరింపులకు కూడా దిగుతున్నారని స్థానికులు ఆరోపించారు. మా అన్నయ్య ఒక పెద్ద టీవీ ఛానల్‌లో పనిచేస్తాడు మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేరు అంటూ ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ చర్యలు ప్రజలలో భయాందోళనలకు దారితీస్తున్నాయి. ఓల్డ్ అల్వాల్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ అనుమతి లేని భారీ షెడ్ ఓల్డ్ అల్వాల్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీలోనూ భారీ షెడ్ నిర్మాణం జిహెచ్ఎంసి అనుమతి లేకుండానే కొనసాగుతోంది. ఈ నిర్మాణంపై అనేకసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, యజమానులు వివరణ ఇవ్వనటమే కాకుండా, పనులు నిలిపివేయడంలేదు. అధికారుల మాటలకు విలువ ఇవ్వకుండా, నిబంధనలు తుంచుకొని నిర్మాణం సాగుతుండటం మాకు ఆశ్చర్యం కలిగిస్తోంది అని స్థానికులు తెలిపారు. వారాంతపు సెలవులను లక్ష్యంగా చేసుకొని వేగంగా నిర్మాణాలు రెండు రోజుల వారాంతపు సెలవులు (శనివారం, ఆదివారం) వచ్చిన ప్రతి సారి పనులు వేగంగా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు అక్కడికి రాలేరు అన్న ఆలోచనతో సైట్‌పై పనులు మూడు రెట్లు పెరిగిపోతున్నాయి అని ప్రజలు పేర్కొన్నారు. భారీ వాహనాలు, నిర్మాణ సామగ్రి తరలింపు, రాత్రివేళల్లో పని చేయించడం వంటి ఘటనలు తరచూ గమనిస్తున్నామని తెలిపారు. తక్షణ కూల్చివేత చర్యలు తీసుకోవాలని డిమాండ్ అక్రమ నిర్మాణాల వల్ల కాలనీ అభివృద్ధి, రోడ్డు రద్దీ, పార్కింగ్ సమస్యలు, భవిష్యత్తులో భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రాంత వాసులు హెచ్చరిస్తున్నారు. నిబంధనలు అందరికీ సమానంగా అమలవ్వాలి. అక్రమ నిర్మాణాలు పెరిగితే కాలనీ శాంతి భద్రతలు ప్రమాదంలో పడతాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు పరిశీలన చేసి వెంటనే నిర్మాణాలను నిలిపివేయాలని, అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని తీవ్రమైన డిమాండ్ వ్యక్తమవుతోంది. అన్న దయచేసి ఈ మూడు ఫోటోలు వేయగలరు. మనం రాసిన న్యూస్ వలనే వీళ్లకు నోటీసులు జారీ చేశారు కానీ మళ్లీ పనులు మొదలుపెట్టారు.




# గాలిపల్లిలో 11న జూనియర్ క్రీడాకారుల కబడ్డీ పోటీలు...

**–జిల్లా స్థాయి కబడ్డీ సెలెక్షన్ టోర్నమెంట్...**

**ఇల్లంతకుంట,నవంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్–సెలెక్షన్ పోటీలు ఈనెల 11న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలో నిర్వహించబడనున్నాయని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముస్కు మల్లారెడ్డి, కార్యదర్శి సింగరపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు 18-01-2006 తర్వాత జన్మించి ఉండాలని, బాలికల బరువు 65 కిలోలలోపు, బాలుర బరువు 75 కిలోలలోపు ఉండాలని సూచించారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా స్టడీ సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకురావాల్సిందిగా పేర్కొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు డిసెంబర్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు. వివరాలకు సాన బాబు (9440350422), మామిడి శ్రీను (9966374646), సాయి గణేష్ (9381672681) లను సంప్రదించవచ్చని తెలిపారు.



# ఇంటిగ్రేటెడ్ పాఠశాలల బదులు జిల్లా పరిషత్ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్స్ గా మార్చాలి

**–ఉద్యోగుల పాలిటి భారంగా మారిన ఐటీ స్లాబులు సవరించాలి...**
**–కేంద్రం ఏర్పాటు చేసిన ఎనిమిదవ వేతన సంఘం నియమ నిబంధనలు మార్చాలి...**
**–కేంద్ర ఆర్థిక సంఘం ఉద్యోగ వ్యతిరేక సిఫార్సులు విడనాడాలి...**
**–టీఎస్.యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్...**



**మధిర,నవంబర్8(మనవార్త):** ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్దాల కాలం పాటు సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని ఇది సరికాదని తక్షణమే ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీవీఎం జిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మరియు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ లు మాట్లాడుతూ కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన ఎనిమిదివ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల శాపంగా మారాయి అన్నారు. ఈ సందర్భంగా ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి చట్టంలోని సెక్షన్ 23 సవరించాలని దీనిపై కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారులు రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఈ విధంగా ఇబ్బంది పెట్టటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, గూగులోత్ రామకృష్ణ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మీరా ఖాన్ మండల కమిటీ సభ్యులు మరియు మధిర మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడిగా పచ్చిమట్ల అనిల్‌కుమార్...

**–మండల ప్రధాన కార్యదర్శిగా వెల్ది కుమారస్వామి ఏకగ్రీవ ఎన్నిక...**

**ఇల్లంతకుంట,నవంబర్ 08 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) ఇల్లంతకుంట మండల శాఖ సమావేశం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంటలో జరిగింది. ఈ సమావేశానికి టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అధ్యక్షత వహించారు. సభలో తాజా పరిణామాలపై పలువురు వక్తలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం మండల నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా, మండల అధ్యక్షుడిగా పచ్చిమట్ల అనిల్‌కుమార్ (సోషల్ స్కూల్ అసిస్టెంట్, జెడ్పిహెచ్ఎస్ నిమ్మపల్లి), మండల ప్రధాన కార్యదర్శిగా వెల్ది కుమారస్వామి (ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్, జెడ్పిహెచ్ఎస్ వెల్జిపూర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కటకం రాజ్‌కుమార్, పూదరి స్వప్న, రాష్ట్ర కౌన్సిలర్లుగా రెంటాల రమణారెడ్డి, ఎర్రోళ్ల రాజు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, పరిశీలకులుగా రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్ వ్యవహరించారు. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పచ్చిమట్ల అనిల్‌కుమార్, వెల్ది కుమారస్వామి మాట్లాడుతూ..సంఘ ఆదేశాలకు కట్టుబడి, వృత్తి నిబద్ధతతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ..పిఆర్సి గడువు పూర్తై రెండేళ్లు గడిచినా ఇప్పటికీ నివేదికను తెప్పించకపోవడం తగదు. వెంటనే నివేదిక తెప్పించి 60 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావలసిన డిఏలను విడుదల చేయాలని కోరారు. అలాగే టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులే ప్రమోషన్ మరియు సేవ కొనసాగింపుకు అర్హులని సుప్రీం కోర్టు తీర్పుపై టిఆర్టిఎఫ్ తరఫున కౌంటర్ రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ, పోతుగంటి రమేష్, పచ్చిమట్ల అనిల్‌కుమార్, వెల్ది కుమారస్వామి, కటకం రాజ్‌కుమార్, రెంటాల రమణారెడ్డి, పూదరి స్వప్న, కోల వినయ్‌కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోత్ రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, పులి ప్రవీణ్‌కుమార్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్, లక్కె లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.


పచ్చిమట్ల అనిల్ కుమార్


వెల్ది కుమారస్వామి

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కొడిమ్యాల : నవంబర్ 8 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి మిఠాయ్లు పంచి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8( మన వార్తా ప్రతినిధి)** పాల్వంచ పట్టణం దమ్మపేట సెంటర్‌లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలోయువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి దుర్గామహేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్ కలిసి కేక్ కట్ చేసి, సీఎం రేవంత్ రెడ్డి కి దీర్ఘాయుష్షు, తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం మరింత శక్తి కలగాలని కోరుకున్నారు కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర రావు, కాపర్తి వెంకటాచారి, యువజన కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, భూక్య గిరి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భాశబోయిన అశోక్, సందు ప్రభాకర్, ఎస్కే చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, డిష్.నాగేశ్వరరావు, బండి నాగరాజు, సాంబయ్య, కటుకూరి శేఖర్, వాసు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటమే రామిశెట్టి పుల్లయ్య కి నిజమైన నివాళి...



**–భారత కమ్యూనిస్టు పార్టీ,: ఎర్రుపాలెం...**

**మధిర, నవంబర్8( మన వార్త):**మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం లో రామిశెట్టి పుల్లయ్య 11వ వర్ధంతి రామిశెట్టి సురేష్, అధ్యక్షతన జరిగింది. ముందుగా రామిశెట్టి పుల్లయ్య విగ్రహానికి అమరవీరుల విగ్రహాలకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వేల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున రెడ్డి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా దివ్వేల వీరయ్య మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య గారి అశయా సాధనం కోసం ప్రశ్నించే తత్వాన్ని మానుకో రాదని అవినీతి అక్రమాలను అడ్డుకోవాలని మండలంలో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతుందని. మట్టి మైనింగ్ మీనవోలు గ్రామంలో పేదల పేరు చెప్పి అక్రమ ఇసుక తరలింపు జరుగుతున్న ప్రభుత్వం, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమాలను ప్రోత్సహిస్తుందని దుయబడ్డారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శిలాఫలకాలు పగలగొట్టిన, పల్లె ప్రకృతి వనం ధ్వంసం చేసి ప్రజా ఆస్తులుని ధ్వంసం చేసిన అధికారులు చర్యలు తీసుకోవట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ప్రజా పాలన చేస్తామని హామీ ఇచ్చి సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వట్లేదని, ప్రకృతి వైపరీత్యాలు వస్తే రైతులను ఆదుకోవట్లేదని సీసీఐ పత్తి కొనుగోలు అనేక ఆంక్షలు పెట్టి రైతులని ఇబ్బంది పాలు చేస్తున్నారని విమర్శించారు పాతర్లపాడు కామ్రేడ్ సామినేని రామారావు గారి హత్య రాజకీయ కక్షలతో హత్యా చేశారని విచారణ నిష్పక్షపాతకంగా జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు రాజకీయ ప్రలోబాలతో, భౌతిక దాడులతో హత్యలతో ఎర్రజెండాను అడ్డుకోలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ నాగుల మీరా, దుదిగం బసవయ్య, నాగులవంచ వెంకట రామయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజనేయులు, పొట్టేటి వెంకటనారాయణ రెడ్డి రామిశెట్టి రామకృష్ణ, స్టాలిన్ తోట శ్రీను, షేక్ మౌద్దిన్ మేకల పుల్లయ్య, వెంకటరామయ్య, ఉద్దండి నరసింహారావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు...



**రామయంపేట నవంబర్ 8( మన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశ పెడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉండే విధంగా పథకాలను అందించిన గొప్ప వ్యక్తి అని రామయంపేట కాంగ్రెస్ నాయకులన్నారు, రామయంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు రామయంపేట పట్టణంలోని మెదక్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శివయ్య పల్లి గ్రామంలో మల్లారెడ్డి ఆస్పత్రి వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంతింతైన విధంగా రేవంత్ రెడ్డి చిన్న స్థాయి నుండి నేడు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి అని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండే విధంగా పథకాలను అందించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు, కష్టపడ్డ వారికి ఫలితం కచ్చితంగా దక్కుతుంది అనడానికి రేవంత్ రెడ్డి ఒక నిదర్శనమని చిన్నస్థాయి నుండి రాజకీయ ప్రవేశం చేసి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పిస్తూ ఆయనకు ఎల్లవేళలా ఆ భగవంతుడి కృపా కటాక్షాలు ఉండాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి శివప్రసాదరావు విప్లవ కుమార్, అల్లాడి వెంకటేష్, దేవుని రాజు, బైరం కుమార్, ప్రకాష్, కుమార్ సాగర్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పోచమ్మల గణేష్, దామోదర్, దండు శివకుమార్, వినయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు

# టిఆర్టిఎఫ్ కార్యవర్గ ఎన్నిక

**– టిఆర్టిఎఫ్ కోనరావుపేట మండల అధ్యక్షునిగా గాజెంగి విష్ణు...**

**–పిఆర్సిని వెంటనే ప్రకటించాలి...**

**–టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...**

**రాజన్న సిరిసిల్ల,మనవార్త నవంబర్ 08** శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) కోనరావుపేట మండల శాఖ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనరావుపేట యందు మధ్యాహ్నం 2 గంటలకు జరిగినది. ఈ సమావేశానికి





సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన పరిణామాలపై పలువురు వక్తలు ప్రసంగించడం జరిగినది తదనంతరం కొనరావుపేట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ గారు వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రవేష్ వ్యవహరించారు. నూతన కార్యవర్గం.( టిఆర్టిఎఫ్) మండల అధ్యక్షులుగా గాజేంగి విష్ణు (సోషల్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ కోనరావుపేట)మండల ప్రధాన కార్యదర్శి గా సుల్తాన్ రాజు (సోషల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ నాగారం ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా విక్కుర్తి హనుమాన్లు గౌడ్, చర్లపల్లి స్వాతి, రాష్ట్ర కౌన్సిలర్ గా గోలిరాధకిషన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం ఎన్నికైన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాజంగి విష్ణు, సుల్తాన్ రాజులు మాట్లాడుతూ... తమను మండల అధ్యక్ష ప్రధాన ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60 ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులే ప్రమోషన్కు మరియు ఉద్యోగంలో కొనసాగడానికి అర్హులని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో తిరిగి టిఆర్టి తరపున కౌంటర్ రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, పోతుగంటి రమేష్,గాజేంగి విష్ణు, కోల వినయ్ కుమార్, , మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోత్ రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, పులి ప్రవీణ్ కుమార్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్, లక్కే లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు...



– కీ.శే. వజ్ర కృష్ణమూర్తి చూపు సజీవం...

– అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...

– నేత్రాలను సేకరించిన LVP వరంగల్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్...

కరీంనగర్ జిల్లా, జమ్మికుంటమండలం జమ్మికుంట పట్టణం దుర్గా కాలనీ నివాసి అయిన వజ్ర కృష్ణమూర్తి గుండెపోటుతో మృతిచెందదంజరిగింది. గర్రెపల్లి వెంకటేశ్వర్లు సమాచారము మేరకు సదాశివ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ,డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ LVP technician రాజేంద్రప్రసాద్ గారి సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ lvp ఐ బ్యాంక్ పంపడం జరిగింది. కీర్తిశేషులు వజ్ర కృష్ణమూర్తి నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య వజ్ర తారాబాయి, కుమారులు కోడళ్ళు, వజ్ర విక్రమ్, పద్మ, వజ్ర సురేందర్, సుప్రియ, కూతురు అల్లుడు తిప్పారపు లక్ష్మి బాపురావు లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చ గిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య జర్నలిస్టులకు ఘన సన్మానం...

–సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే జర్నలిస్టుల సేవలు గొప్పవి...

–వైశ్య జర్నలిస్టులను సన్మానించడం గొప్ప అనుభూతి...

–వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ...




**హైదరాబాద్, నవంబర్ 8(మనవార్త)** హైదరాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో "కలం యోధులకు సన్మాన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా ఆర్య వైశ్య జర్నలిస్టుల సేవలను గుర్తించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సన్మాన సభ పై పేరుపేరునా ప్రతి ఒక్క ఆర్యవైశ్య జర్నలిస్టులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిస్వార్థంగా ఎలాంటి స్వలాభం ఆశించకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని అన్నారు. అలాంటి జర్నలిస్టు వృత్తిలో ఉంటున్న ఆర్యవైశ్యులను



ఘనంగా ఆర్యవైశ్య కలం యోధుల సన్మాన కార్యక్రమం...

సన్మానించడం ఆనందాన్నిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా మన వార్త దినపత్రిక నుండి హాజరైన ఆర్యవైశ్య జర్నలిస్టులు మాట్లాడుతూ తమ ఆత్మీయ నాయకత్వంలో జర్నలిజం రంగానికి గౌరవం చేకూర్చిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమైనదని అన్నారు. ఆర్య వైశ్యుల గౌరవం కోసం, వృత్తి పరమైన నిబద్ధతను గుర్తించి చేసిన ఈ సన్మానం ప్రతి జర్నలిస్టు హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. వాసవి మాత ఆశీస్సులతో, వాసవి సూత్రాలను ఆచరిస్తూ, సమాజ సేవలో ముందంజలో ఉన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ కార్యక్రమం ద్వారా ఆర్య వైశ్యుల చైతన్యానికి ఆదర్శంగా నిలిచింది. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు మాట్లాడుతూ ఈ సన్మాన మహోత్సవాన్ని సఫలమయ్యేలా చేయడంలో కృషి చేసిన అందరికీ, ముఖ్యంగా వేదికను అలంకరించిన ప్రముఖులకు, నిర్వాహకులకు, ఆర్యవైశ్య జర్నలిస్టులకు, సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రముఖులు, సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**–బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన...**

**వేములవాడ, నవంబర్ – 08 ( మన వార్త ప్రతినిధి)**రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్- ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం





**–సి ఆర్ ఎం జాతీయ బృందం కితాబు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రిజిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృంద సభ్యులు దాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు .అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ,అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులలో వార్డులు, ఆపరేషన్ థియేటర్ ,లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని,సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు. జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు. ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్ ,మత్తు వైద్యులు ,ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం ,టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ,ఎస్ ఎన్ సి యు ,ఎన్ ఆర్ సి ,ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ఆదర్శంగా ఉన్నాయన్నారు. తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచించారు. ఆసుపత్రులలో మౌలిక వసతులు , సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశం లో సి ఆర్ ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,డీఎంహెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ కు గౌరవం

**–హీరో సుమన్ చేతులమీదుగా మన్నాన్ కు ఘన సన్మానం....**

**–విద్యార్థులు కరాటే రాణించేలా చేస్తున్న కృషికి అభినందన....**



**వేములవాడ, నవంబర్ 08 ( మన వార్తా మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్లజిల్లా వేములవాడకు చెందిన సీనియర్ పాత్రికేయులు,కరాటే మాస్టర్ ఎంఏ మన్నాన్ కు గౌరవం దక్కింది. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని అంబెడ్కర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే పోటీలు నిర్వహిస్తుండగా, ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి, వారిని జాతీయస్థాయిలో రాణించేలా మన్నన్ కృషిని గుర్తిస్తూ హీరో సుమన్ చేతుల మీదుగా ఘనంగా సత్కారం చేశారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ మన్నాన్జి విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో, ఇంటర్నేషనల్ ప్రతిభ కనబరిచేలా చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాస్, ప్రవీణ్,వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, నాయుడు, పాపయ్య, నరేందర్, ప్రసన్న, లింగంపల్లి లింగయ్య, శ్రీనివాస్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**పెబ్బేరు. నవంబర్ 08 (మనవార్త ప్రతినిధి)**పెబ్బేర్ లో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేయడం జరిగింది,ఈ సందర్భంగా సాయిరెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో కలుపుకుని 60,000 పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత రేవంత్ రెడ్డి ,అదేవిధంగా ఒకవైపు ప్రజా సంక్షేమం, మరొకవైపు అభివృద్ధిని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న శ్రీ రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయుస్సు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమనికి పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్.సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శివ, లక్ష్మణ్ యాదవ్, నరేష్ నాయుడు శివ శంకర్, కిషోర్,తోమలపల్లి ప్రెసిడెంట్ శ్రీనివాసులు,శ్రీరామ్ వరప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

## ధర్మారం బీటీ రోడ్డు పనులకు సర్వే నిర్వహించిన అధికారులు...



**రామాయంపేట నవంబర్ 8 (మన వార్త ప్రతినిధి)**తెలంగాణ ప్రభుత్వం 2కోట్ల 60 లక్షలు మంజూరు చేసిన రఘపతి గుట్ట BT రోడ్ కు ఈ రోజు సర్వే నిర్వహించడం జరిగింది మెదక్ జిల్లా మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారంలో రోడ్డు నిర్మాణానికి అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. గ్రామం నుంచి రఘుపతి గుట్ట దేవాలయం వరకు సుమారు రూ. 2కోట్ల 60లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో నిధులు మంజూరు కావడంతో నేడు అధికారులు సర్వే నిర్వహించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇంటింటి ప్రచారం...

**-పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ...**

**ఇల్లంతకుంట,నవంబర్ 08 ( మన వార్త ప్రతినిధి ):**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో షేక్‌పేట్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృతమైన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంగా ప్రజల మధ్యకు వెళ్లి ఇంటింటికీ పత్రాలను పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతోంది.నిజమైన అభివృద్ధి కోసం జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతున్నాను.నవీన్ యాదవ్ విజయం అంటే ప్రజల విజయం..అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి,గుడిసె ఐలయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పుష్పలత,మానకొండూరు అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి,నాయకులు నవీన్,రాజు,బాలరాజు,రామస్వామి,సత్యరెడ్డి,రమేష్,అంజయ్య,కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాది కడగండ్ల తిరుపతి,గడ్డమీది నాగలక్ష్మి, సుజాత,కొమురవ్వ,పద్మ,సతవ్వ,జ్యోతి,మల్లేశం,తిలక్ గౌడ్ తదితర నాయకులు,మహిళా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న రాచర్ల నరేందర్...



**చిన్న శంకరంపేట నవంబర్ 8 ( మన వార్త ప్రతినిధి )**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వాసవి క్లబ్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు, అందులో భాగంగా మెదక్ జిల్లా, చిన్న శంకరం పేట ఆర్యవైశ్య జర్నలిస్ట్ రాచర్ల నరేందర్ కు తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు, వాసవి క్లబ్ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు, మెమెంటో అందుకున్నరు ఈ సందర్భంగా రాచర్ల నరేందర్ గుప్త మాట్లాడుతూ, వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని జర్నలిస్టులను గుర్తించి సన్మానం చేయడం సంతోషంగా ఉందని సేవకు ప్రతిరూపం వాసవి క్లబ్ అని అన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న మురళి గుప్తా

**గజ్వేల్ నవంబర్ 08 మన వార్త ప్రతినిధి** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వాసవి క్లబ్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు, అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ మురళికి తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు,వాసవి క్లబ్ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు, మెమెంటో అందుకున్న మురళి గుప్తా మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం వాసవి క్లబ్ అని, సమాజ సేవలో ముందు వరుసలో ఉంటున్న వాసవి క్లబ్ రాబోయే కాలంలో సేవలు మరింత విస్తృతం చేయాలని కోరుకుంటూ, ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మానం చేయడం గర్వంగా ఉందని అన్నారు



## సింగరేణి మెయిన్ స్టోర్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫార్మ్స్ పంపిణీ చేసిన అధికారులు, యూనియన్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8 (మన వార్తా ప్రతినిధి )**సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల మెయిన్ స్టోర్ నందు పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కాంటాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ శ్రీ సున్నం ప్రవీణ్ యూని ఫార్మ్స్ అందజేయగా వాటిని శనివారం నాడు మెయిన్ స్టోర్స్ డీజీఎం శ్రీ రామకృష్ణ సివిల్ సూపర్వైజర్ రాజేష్ మరియు యూనియన్ నాయకులు ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, స్టోర్ ఫిట్ సెక్రటరీ నాగయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ సున్నం ప్రవీణ్,వై ముకుందరావు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీటింగ్...

**-సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచనలు...**

**ఇల్లంతకుంట,నవంబర్ 08 (మన వార్తా ప్రతినిధి)**ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే డయల్ 100 సేవను వినియోగించుకోవాలని చెప్పారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే పదివేల రూపాయల వరకు జరిమానా,జైలు శిక్షలు విధించబడతాయని తెలిపారు.మొబైల్ ఫోన్ పోయినట్లయితే (CEIR) సీఈఐఆర్..పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని వివరించారు.అలాగే ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సోషల్ మీడియా వేదికల్లో ఫేస్‌బుక్,టెలిగ్రామ్,ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్ లలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు,ఫోటోలు పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని,ఇతరులను కూడా చైతన్యవంతులను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు రాజయ్య,బాల్‌రెడ్డి,కానిస్టేబుళ్లు రాజేందర్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఆద్వాని జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి):**బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి రెండు పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశ వ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని లు ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పారని తెలియారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని నాయకత్వంలో నాటితే అది ఈరోజు వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ఆశయాలకు అనుగుణంగా ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని చెప్పారు. ఆద్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓ బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...

**-బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రార్థనలు...**

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజిగిర్ షరీఫ్ దర్గా లో నాయకులు ఘనంగా నిర్వహించారు.హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ తరపున దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తౌఫీక్ హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినక అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినారని అందులో ముఖ్యంగా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500కు గ్యాస్, గురుకుల పాఠశాలకు నలుభై శాతం మెస్ చార్జీలు పెంచడం, విద్యావ్యవస్థలో సమూల మార్పు,పదకొండు వందల కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలు, టీచర్ల నియామకం, వైద్య విద్య ఉపాధి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజిగిర్ షరీఫ్ మత గురువులు మౌలానా గులామ్ యాసిన్ సాహబ్‌బీఖాజా పాషా సాహబ్ తో పాటు దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, జమ్మికుంట మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ షరీఫ్,అజ్మత్, అబ్బాస్,సర్వర్, గౌస్, సాదిక్,అల్తాఫ్ ఇమ్రాన్,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు సప్న సదానందం జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, మండల ప్రెసిడెంట్ వీరమేని పరుశురాం జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూజారి రేణుక శివకుమార్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు స్వప్న, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, పర్లపెల్లి నాగరాజు, పాతకాల ప్రవీణ్, రాచపల్లి సాగర్, నవీన్, జగన్, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...



–గాదె గుణసాగర్...

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి):**ఎకరానికి రూ 25000 లు నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించాలని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గునసాగార్ ప్రభుత్వాన్ని కోరారు.మొంతా తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాల కు హుజురాబాద్ నియోజకవర్గం తో పాటు అనేక జిల్లాల్లో రైతులు కన్నీల్లతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ను ఆదుకోవాలి పత్తి మరియు వరి పంట లకు ఎకరాకు రూ 25000 తక్షణమే ప్రకటించి రైతులను ఆదుకోవాలి డిమాండ్ చేశారు.అంతేకాకుండా తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని పంటలు పండించి అందరికీ అన్నం పెట్టే రైతన్న కష్టాలలో కురుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి రైతన్న కన్నీళ్లు తీర్చాలని,రైతుల ముఖంలో చిరునవ్వు నింపాలని కోరారు.

## ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి,నవంబర్ 8, మనవార్త.** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్లలో జరగని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి 22 నెలల కాలంలో చేసి చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు 70000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీలైనంత తొందరలో ఖాళీలను భర్తీ చేస్తానని మాట కూడా రేవంత్ రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే గతంలో ఓయూలో పర్యటించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఓయూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ రావు నాయక్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్, అరుణ్, కరుణాకర్, రమేష్,రాజేందర్,శివ, ప్రణయ్, శ్రీనివాస్, సంతోష్, మహేష్,నరేష్,బాలు, కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీజాపూర్ రోడ్డుపై మరో ప్రమాదం...



**– ఆటోను ఢీకొన్న స్కూల్ బస్సు...**

**మొయినాబాద్ నవంబర్ 08: మన వార్త ప్రతినిధి**

వరుస రోడ్డు ప్రమాదాలకు హైదరాబాద్–బీజాపూర్ రహదారి ప్రమాదలకు నిలయంగా నిలుస్తుంది. చేవెళ్ల బస్సు ప్రమాదం, మొయినాబాద్ లోని తాజ్ హోటల్ ముందు అజీజ్ నగర్, హిమాయత్నగర్ చౌరస్తాలలో జరిగిన ప్రమాదాలు మరువకముందే ఇవాళ మరో ప్రమాదం చోటుచేసు కుంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ కూడలిలోని భాస్కర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఆటోను స్కూల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. ఆటో యూటర్న్ తీసుకుంటుండగా వెనుక నుంచి ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొంది. ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా, ఆటో ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**సిద్దిపేట రూరల్,నవంబర్ 08 ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట రూరల్ చిన్నగుండవెల్లి గ్రామంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేతల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి,కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 వరకు గ్యాస్ సబ్సిడీ,గురుకుల పాఠశాలలకు నలభై శాతం మేస్ చార్జీలు పెంచడం,విద్యావ్యవస్థలో సమగ్ర మార్పులు,పదకొండు వందల కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలు,టీచర్ల నియామకాలు,వైద్య విద్యలో ప్రత్యేక శ్రద్ధ చూపించడం వంటి కార్యక్రమాలు ముఖ్యంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,యువకులు,పార్టీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# పుస్తెలతాడు అందజేసి నిజాయితీ చాటుకున్న యువకులు...

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి):**బంగారు పుస్తెల తాడు యువకులకు రోడ్డుపై దొరకగా యువకులు పోలిస్ స్టేషన్లో అప్పగించి నిజాయితీ చాటుకున్నారు.మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి రోడ్డుపై పుస్తెలతాడు పోగొట్టుకుంది.జమ్మికుంట మండలం మచనపల్లి గ్రామానికీ చెందిన కనవెన తిరుపతి, కనవేన ప్రశాంత్ అనే యువకులు పని నిమిత్తం జమ్మికుంట కు వెళ్లారు.ఈ క్రమంలో రోడ్డుపై పడివున్న పుస్తెలుతాడు కనపడింది.దానిని పోలిస్ స్టేషన్లో అప్పగించారు.వాట్సాప్ లో వైరల్ చేశారు.బాధితురాలు పోలిస్ స్టేషన్ లో సంప్రదించగా సీఐ రామకృష్ణ పుస్తెలతాడును బాధితురాలికి అందజేశారు.నిజాయితీ చాటుకున్న యువకులను సీఐ అభినందించారు.




# ఇళ్లందకుంట లో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు...

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా, ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థి రాజకీయాల నుంచి ముఖ్యమంత్రి వరకు, జెడ్పీటీసీ గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీ గా, నేడు ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. మన రాష్ట్రానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని చెప్పారు.రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే నాయకుడు. ఆయన రాజకీయ జీవితమంతా పోరాటాలతో, ప్రజల సమస్యల పరిష్కారాల కోసం చేసిన కృషితో నిండిపోయింది. విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యల మీద స్పందిస్తూ, ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మార్గదర్శనంలో ప్రజలకిచ్చిన ఆరు హామీలు మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకే వంట గ్యాస్, రైతు భరోసా, బోనస్, ఏకకాలంలో 2 లక్షల లోపు రుణ మాఫీ, గృహ జ్యోతి ద్వారా 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్సుమెంట్స్ మరియు సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇస్తూ గొప్ప పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారై ఉన్నప్పటికీ ఎస్సి లకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య వర్గీకరణ చట్టం చేసి అమలు చేస్తున్నారని అన్నారు.బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని అదీ స్థానిక సంస్థలలో, విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని శాసన సభలో బిల్లు పెట్టి, ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో ముఖ్యమంత్రి కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగ్లీ రామారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, పెద్ది శివకుమార్ దేవస్థానం ధర్మకర్తలు గోడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్ కార్మికుల రాజేందర్, భోగం చిరంజీవి ,మూడెత్తుల మల్లేశం సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య మేడదా తిరుపతిరెడ్డి, మర్రి వీరారెడ్డి, జిల్లెల్ల సందీప్ రెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, తోడేటి కిషన్, మూడేళ్ల రమేష్, బండి మల్లయ్య, మేకల సురేష్ గోరుకుంట్ల స్వామి తెడ్ల బీరయ్య, నాయకులు కనుమల్ల రామకృష్ణ, గంగారం మహేష్, గొడుగు మానస ,బుర్ర రమేష్, సరిగమల సదానందం, ఆరే రమేష్ రెడ్డి, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, మంక ఐలయ్య, భోగం పృద్వీ, మారేపల్లి వంశీ, పెద్ది అభిలాష్, గుత్తికొండ రవికుమార్, గైకోటి రాజు, గంధం రవీందర్, తోడేటి మధు రెడ్డి, గుండారపు సాయికుమార్, జిల్లెల్ల జలంధర్, రేణిగుంట్ల రవీందర్ రెడ్డి,సారంగం, మురహరి రాజు, పైడిపల్లి దేవేందర్, జక్కు కుమార్, ఎండి లాల్ మహ్మద్, కంచర్ల రవి, బైరెడ్డి రామిరెడ్డి, సత్తి రవి, మనసాని రవి, భోగం రాజేందర్, అంత మల్లారెడ్డి, నల్ల సత్తి, దాసర తిరుపతిరెడ్డి, పప్పుల అనిల్ రెడ్డి, కట్ల కుమారస్వామి, బోయిని విష్ణు, తెడ్ల సమ్మయ్య, దార నరేష్, మోత్కూరి శ్రీనివాస్, బాబర్, తెడ్ల బీరయ్య, బండి శంకర్ లింగం, కరట్ల పెల్లి మణి, గుండారం కిరణ్, బక్కతట్ల స్వామి, నక్క రాజేష్, మడిపల్లి సంపత్ యాదవ్, పెరుమండ్ల రవికుమార్, మాచర్ల శ్రీనివాస్, మోత్కూరి గణేష్, బక్కతట్ల స్వామి, ప్రవీణ్, ధంసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కుప్పకూలిన ఎయిర్‌టెల్ స్టాక్...




**న్యూఢిల్లీ,** భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో సెషన్‌లో కూడా నష్టాల్లోనే ముగిసిన సంగతి తెలిసిందే. ఆరంభంలో భారీ నష్టాల నుంచి తేరుకొని చివరకు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అయితే ఇక్కడ చాలా రోజుల తర్వాత దిగ్గజ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ స్టాక్ భారీగా పతనమైంది. ఒక్క బ్లాక్ డీల్‌తో కోట్లాది షేర్లు చేతులు మారాయి. దీంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిని స్టాక్ పడిపోయినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో.. భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్ నష్టాల్లోనే ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపరులు కూడా అమ్మకాలు కొనసాగించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే సూచీలు శుక్రవారం రోజు చివరకు నష్టాల్లోనే ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 95 పాయింట్ల పతనంతో 83,216 వద్ద సెషన్ ముగించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్పంగా 17 పాయింట్లు తగ్గి 25,492 వద్ద స్థిరపడింది. ఇంకా సెషన్ ఆరంభంలో ఎక్కువ నష్టాలతోనే ప్రారంభమైనా.. ఆఖర్లో దేశీయ సంస్థాగత మదుపరుల నుంచి కొనుగోళ్లు రావడంతో ప్రభావం తగ్గించుకున్నాయి.అయితే ఇక్కడ శుక్రవారం సెషన్‌లో ప్రధానంగా మాట్లాడుకోవాల్సింది టెలికాం దిగ్గజ సంస్థ.. భారతీ ఎయిర్‌టెల్ గురించి. అవును ఈ స్టాక్ భారీగా పతనమైంది. గురువారం రోజు ఈ స్టాక్ రూ. 2094.90 వద్ద ముగియగా.. 2 శాతానికిపైగా నష్టంతో రూ. 2048 వద్ద ఓపెన్ అయింది. అక్కడి నుంచి మరింత పతనం అవుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో ఏకంగా 5 శాతం వరకు తగ్గి రూ. 1995.60 వద్ద సెషన్ కనిష్టాన్ని నమోదు చేసింది. చివరకు 4.46 శాతం నష్టంతో రూ. 2001.50 వద్ద సెషన్ ముగించింది.ఎయిర్‌టెల్ స్టాక్ ఒక్కరోజులో ఇంత పడిపోవడం చాలా రోజుల తర్వాత జరిగింది. కంపెనీ మార్కెట్ వాల్యూ కూడా రూ. 12 లక్షల కోట్ల మార్కు దిగి రూ. 11.99 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది. ఇటీవల రాణిస్తూ వచ్చిన స్టాక్ దీనికి ముందటి రోజే రూ. 2135.60 వద్ద జీవన కాల గరిష్ట స్థాయిని తాకింది. అక్కడి నుంచి ఒక్కసారిగా కుదేలైందని చెప్పొచ్చు. ఈ స్టాక్ 52 వారాల కనిష్ట ధర రూ. 1511 గా ఉంది.బ్లాక్ డీల్ కారణంగానే ఇలా జరిగింది. భారతీ ఎయిర్‌టెల్‌లోని సుమారు 0.8 శాతం తన వాటాను సింగపూర్ టెలీకమ్యూనికేషన్స్ (సింగ్‌టెల్).. నవంబర్ 7న ఉదయం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. ఈ క్రమంలోనే మొత్తం 5.1 కోట్లకుపైగా షేర్లు చేతులుమారాయి. ఇక్కడ ఒక్కో షేరును రూ. 2030 (కిందటి సెషన్‌తో పోలిస్తే 3.1 శాతం డిస్కౌంట్ ధర) చొప్పున విక్రయించగా ఈ డీల్ మొత్తం విలువ రూ. 10,300 కోట్లుగా తెలుస్తోంది. దీంతో స్టాక్ ఒక్కసారిగా భారీగా పడిపోయిందన్నమాట. వాటా విక్రయం తర్వాత.. ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 27.5 శాతానికి తగ్గింది. ఈ వాటా విలువ సుమారు రూ. 3.46 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. బ్లాక్ డీల్ అంటే.. మార్కెట్ ట్రేడింగ్ ప్రారంభ సమయంలో రెండు పక్షాల పరస్పర అంగీకారంతో షేర్ల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.

## 50 ఏళ్ల సినీ ప్రయాణానికి రజనీకాంత్‌కు సన్మానం!



**హైదరాబాద్,** భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుందిబస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్%ౌ% 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు.ఇక ఈ %×ఖీఖీ×% వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

## కోయంబత్తూర్ ఘటనపై నటుడు విశాల్ ఆవేదన..



**-మొహసిన్ నఖ్వీ, దేవజిత్ సైకియా మధ్య ఏం జరిగింది?**

**న్యూఢిల్లీ,**భారత్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డుల మధ్య వివాదాస్పదంగా మారిన ఆసియా కప్ ట్రోఫీ అంశంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ క్రికెట్ మండలి సమావేశాల సందర్భంగా, బీసీసీఐ కార్యదర్శి దేవ్జిత్ సైకియా, పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు ఒక నెల రోజులుగా అపరిష్కృతంగా ఉన్న ఈ ట్రోఫీ వివాదాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఇద్దరు పెద్దలు అంగీకరించినట్లు దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ ఇద్దరు ప్రతినిధుల సమావేశానికి ఐసీసీ మధ్యవర్తిత్వం వహించడం గమనార్హం.బీసీసీఐ కార్యదర్శి దేవ్జిత్ సైకియా దుబాయ్‌లో పీసీబీ ఛైర్మన్ మొహసిన్ నఖ్వీతో భేటీ అయ్యారు. ఇది అధికారిక ఐసీసీ సమావేశం కానప్పటికీ, ఈ వివాదం పరిష్కారం కోసం ఐసీసీ బయట ఈ భేటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు బోర్డు పెద్దలు ఆసియా కప్ ట్రోఫీకి సంబంధించిన వివాదాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అంగీకరించారు. ఈ చర్చలు సజావుగా సాగడానికి సంజోగ్ గుప్తా, ఇమ్రాన్ ఖ్వాజా మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.దేవ్జిత్ సైకియా మాట్లాడుతూ.. "పీసీబీ చీఫ్ మొహసిన్ నఖ్వీతో మా సమావేశం సానుకూలంగా జరిగింది. ఈ వివాదం ఐసీసీ అధికారిక ఎజెండా కానప్పటికీ, దానిని పరిష్కరించడానికి ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు ఐసీసీకి ధన్యవాదాలు. ఇద్దరు నాయకులు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుకుంటున్నారు." అని తెలిపారు.సెప్టెంబర్ 28న జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి కప్ గెలుచుకుంది. అయితే, ఈ విజయం సాధించి ఒక నెల రోజులు గడిచినా భారత జట్టుకు ఇప్పటికీ ఆసియా కప్ ట్రోఫీ దక్కలేదు. గతంలో ఈ వివాదంపై తీవ్ర చర్చ జరిగింది. మొహసిన్ నఖ్వీ ఐసీసీ సమావేశానికి హాజరు కాకపోవచ్చునని వార్తలు వచ్చినా, ఆయన హాజరై బీసీసీఐ ప్రతినిధులతో మాట్లాడారు.ట్రోఫీ వివాదాన్ని పరిష్కరించడానికి గతంలో కూడా అనేక సమావేశాలు జరిగాయని, కానీ వాటిలో ముఖ్యమైన విషయాలపై చర్చించినా పరిష్కారం దొరకలేదని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. ఈ బోర్డు సమావేశాల్లో బీసీసీఐ తరపున వివిధ నాయకులు ప్రాతినిధ్యం వహించారు. దేవజిత్ సైకియా బీసీసీఐ తరపున ప్రాతినిధ్యం వహించారు. సీఈసీ సమావేశంలో బీసీసీఐ తరపున అరుణ్ సింగ్ ధూమల్ పాల్గొన్నారు.

## సినిమా ఎంట్రీకే ముందే బ్రాండ్ యాడ్‌తో దుమ్మురేపిన జాన్వీ!



**హైదరాబాద్,** ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో వారసురాలు వెండితెరపైకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నారు. నటి, దర్శకురాలు మంజుల ఘట్టమనేని కుమార్తె టాలీవుడ్ లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణ మనవరాలు అయిన జాన్వీ స్వరూప్ ఘట్టమనేని త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా హీరోయిన్‌గా తన తొలి సినిమాను ప్రకటించకముందే జాన్వీ ఒక ప్రతిష్టాత్మక వాణిజ్య ప్రకటనలో కనిపించడం విశేషం. తాజాగా జాన్వీ కౌశిక్ గోల్డ్ %డ% డైమండ్స్ జువెలరీ బ్రాండ్ యాడ్‌లో నటించారు. తెరపై ఆమె నటించిన తొలి ప్రచార చిత్రం ఇదే కావడంతో ఈ యాడ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఆసక్తిని రేపుతుంది. బ్రాండ్ టీం ఈ యాడ్ కోసం జాన్వీ ఫోటోలను సోషల్ మీడియాలో చూసి సంప్రదించినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన యాడ్ వీడియోను మంజుల యూట్యూబ్ వేదికగా పంచుకుంది.గత ఏడాది జాన్వీ పుట్టినరోజు సందర్భంగా ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆమె సినీ అరంగేట్రంపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే హీరోయిన్‌గా అడుగుపెట్టక ముందే ఒక ప్రముఖ బ్రాండ్‌కు ప్రచారకర్తగా వ్యవహరించడం అనేది జాన్వీకి మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు త్వరలోనే ఆమె ఒక బడా ప్రాజెక్టులో భాగం కాబోతున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు ఆమెను లాక్ చేశారని త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## భారత్, పాక్ పోరు లేనట్లేనా..?




**ముంబై** ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఒక రకమైన హైటెన్షన్ వాతావరణం ఉంటుంది. ముఖ్యంగా క్రికెట్ ఫ్యాన్స్ కు ఈ రెండు దేశాల మ్యాచ్ అంటే పండుగే. అందుకే ఈ దాయాది దేశాల మ్యాచ్ కు సంబంధించిన టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు పోతుంటాయి. ఇటీవల జరిగిన ఆసియా కప్ లో భారత, పాక్ మూడు సార్లు తలపడ్డాయి. ఆ మూడు మ్యాచుల్లోనూ ఇండియానే విజయం సాధించింది. ఇది ఇలా ఉంటే 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ ఉండనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ పోరు జరిగే అవకాశాలు కన్పించట్లేదు. ఐసీసీ రూపొందించిన కొత్త నిబంధనలతో భారత్-పాక్ మ్యాచ్ జరగడం అసాధ్యమే అనే టాక్ వినిపిస్తోంది.లాస్ ఏంజెలెస్ (Olympic Games 2028) వేదికగా జరిగే ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ఎలా నిర్వహించాలన్న దానిపై ఐసీసీ కొన్ని రూల్స్ ను రూపొందించింది. తాజాగా దుబాయ్‌లో జరిగిన సమావేశంలో వీటిని ఖరారు చేసినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఆరు జట్లు చొప్పున పురుషులు, మహిళల జట్లు ఈ టోర్నీలో పాల్గొననున్నాయని ఆ కథనంలో పేర్కొన్నాయి. ఖండాల ప్రాతిపాదికన ఈ జట్లను ఎంపిక చేయాలని ఐసీసీ నిర్ణయించినట్లు సమాచారం. ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా ఖండాల్లో టాప్‌లో ఉన్న జట్లకు ఒలింపిక్స్‌లో నేరుగా ప్రవేశం లభిస్తుంది. అలానే ఆతిథ్య దేశంకు చోటు దక్కనుంది. ఆరో జట్టును క్వాలిఫయర్ రౌండ్ ఏర్పాటుచేసి నిర్ణయిస్తారు. ఐసీసీ ర్యాంకుల ప్రకారం ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా, యూరప్ నుంచి ఇంగ్లాండ్ జట్లు అర్హత సాధించే అవకాశం ఉందని సమాచారం.2028లో జరిగే ఈ ఒలింపిక్స్( %ాశీం‑ాఅన్రవశ్రీవం +ువఎం%)కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యం కల్పిస్తున్నాయి. ఈ రెండింటిలో ఒక జట్టును ఆతిథ్య జట్టు కింద ఎంపిక చేయనున్నారు. ఇక, ఆరో స్థానం కోసం క్వాలిఫయర్ పోటీలపై త్వరలోనే ఐసీసీ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఒలింపిక్స్ అనేది గ్లోబల్ ఈవెంట్ కనుక అన్ని ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం ఉండేందుకు ఒక్కో రీజియన్ నుంచి ఒక్కో జట్టును ఎంపిక చేసి క్వాలిఫయర్ రౌండ్ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఆ విధంగా చూస్తే ఆసియాలో ర్యాంకింగ్స్ ప్రకారం పాక్‌కు ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఉండకపోవచ్చు. ఆసియా కప్ లో భారత్, పాక్ మధ్య కరచాలన వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆసియా కప్ విన్నర్ గా నిలిచిన ఇండియాకు ఇప్పటి వరకు ట్రోఫీని ఏసీసీ ఛైర్మన్, పాక్ మంత్రి నఖ్వీ అందజేయలేదు

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com